PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 16-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 104 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## త్వరలో మంత్రివర్గ ప్రక్షాళన

::: పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

- నెలలోపే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- టెస్లాను హైదరాబాద్‌కు తెచ్చే ప్రయత్నం
- బీఆర్ఎస్ రాజకీయ కథ ముగిసింది
- తెలంగాణలో బీజేపీకి అనుకూల వాతావరణం లేదు

న్యూఢిల్లీ: రాష్ట్రంలో త్వరలోనే మంత్రివర్గ ప్రక్షాళన జరిగే అవకాశముందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. శాఖల మార్పు జరుగుతుందా? లేక మంత్రుల మార్పా? అనే అంశంపై ఇప్పటికీ స్పష్టత లేదని చెప్పారు. అయితే, ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సి ఉందని వ్యాఖ్యానించారు. అలాగే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, కార్యదర్శులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిటీల నియామకాలను నెల రోజుల్లో పూర్తిచేస్తామని తెలిపారు. మంత్రివర్గం నుంచి పొన్నం ప్రభాకర్, సురేఖలను తొలగిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. వారు ఇద్దరూ కాంగ్రెస్ నేతలేనని పేర్కొన్నారు. ఢిల్లీలో రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ చోర్%-%గద్దీ ఛోడ్' మహాధర్నాకు హాజరైన సందర్భంగా తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఏర్పాటు సమయంలోనే తనకు మంత్రిపదవి ఆఫర్ వచ్చిందని, అయితే పదవులపై ఆసక్తి లేదని తాను స్పష్టంగా చెప్పానని మహేశ్ గౌడ్ తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు రాజకీయ రంగు అద్దకుండా ఉండాలనే ఉద్దేశంతోనే మంత్రులను

(మిగతా 2వ పేజీలో)

# రెండో విడతలో రికార్డు ఓటింగ్

- తొలిదశతో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగింది
- యాదాద్రి జిల్లాలో అత్యధికం, నిజామాబాద్ చివరిస్థానం
- ఏకగ్రీవాలు మినహా 7,745 పంచాయతీల్లో ఎన్నికలు పూర్తయ్యాయి
- మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా పాల్గొన్నారు
- ఈ నెల 17న చివరి దఫా పంచాయతీ ఎన్నికలు



హైదరాబాద్: రాష్ట్రంలో జరిగిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలి విడతలో నమోదైన 84.28 శాతం పోలింగ్‌తో పోలిస్తే రెండో విడతలో 1.58 శాతం పెరిగి 85.86 శాతం ఓటింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలను మినహాయిస్తే, రెండు విడతల్లో కలిపి మొత్తం 7,745 గ్రామ పంచాయతీలకు ఎన్నికల ప్రక్రియ పూర్తైంది. మూడో విడతగా ఈ నెల 17న మరో 3,759 పంచాయతీలకు పోలింగ్

(మిగతా 2వ పేజీలో)



## జలహక్కుల కోసం బీఆర్ఎస్ పోరు

ఏపీ జలదోపిడీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధం

- 19న కేసీఆర్ అధ్యక్షతన కీలక సమావేశం
- నదీ జలాల పరిరక్షణలో కాంగ్రెస్ వైఫల్యమని ఆరోపణలు
- కేంద్రం ఏపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శ
- రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ నిర్ణయం

హైదరాబాద్: గోదావరి, కృష్ణా నదీజలాల్లో ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న జలదోపిడీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ పోరుబాట పట్టాలని నిర్ణయించింది. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, నదీజలాల కేటాయింపుల అంశాలను కేంద్రంగా చేసుకుని ప్రజా ఉద్యమం చేపట్టేందుకు పార్టీ సన్నాహాలు ప్రారంభించింది. ఈ ఉద్యమానికి సంబంధించిన కార్యాచరణను ఖరారు చేసేందుకు ఈ నెల 19న తెలంగాణ భవన్‌లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షత వహించనున్నారు. శాసనసభా పక్షం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇందులో పాల్గొననున్నారు. నదీజలాల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శిస్తోంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం 90 టీఎంసీలు కేటాయించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 45 టీఎంసీలకే పరిమితమవడం రాష్ట్ర రైతాంగానికి తీరని అన్యాయమని పార్టీ ఆరోపించింది. కేంద్ర ప్రభుత్వ వైఖరితో పాటు ఏపీకి అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలపై కూడా బీఆర్ఎస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నా కేంద్రంలోని

(మిగతా 2వ పేజీలో)




## బీజేపీ డీఎన్ఏలోనే ఓటు దొంగతనం: రాహుల్

- రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ మహాధర్నా
- ఎన్నికల సంఘం వైఖరిపై తీవ్ర విమర్శలు
- సత్యం-అహింసతో బీజేపీని గద్దె దింపుతాం
- ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం కొనసాగింపు

న్యూఢిల్లీ: అసత్యం, ఓట్ల దొంగతనం బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ డీఎన్ఏలోనే నాటుకుపోయాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సత్యం, అహింసనే ఆయుధాలుగా చేసుకుని బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలో నుంచి తప్పిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారం నిర్వహించిన 'ఓటు చోర్%-%గద్దీ ఛోడ్' మహాధర్నాలో ఆయన ప్రసంగించారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ సహా కమిషనర్ల పేర్లు ప్రస్తావిస్తూ, వారు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బదులు అధికార పార్టీకి తోడ్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చిందని,

(మిగతా 2వ పేజీలో)

## మీ ఇంటి పంచాయితీలో నన్నెందుకు లాగుతారు?: కవితపై జగ్గారెడ్డి ఆగ్రహం



- హరీశ్‌రావుతో విభేదాలంటూ కవిత తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న జగ్గారెడ్డి
- వైఎస్సార్ ఆహ్వానం మేరకే కాంగ్రెస్‌లో చేరానని వెల్లడి
- తన అసహనానికి కారణం మే నెలలో బయటపెడతానన్న జగ్గారెడ్డి

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

- నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు
- ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్
- వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ



# హెచ్-1బీ వీసాలకు సోషల్‌మీడియా స్క్రీనింగ్

- నేటి నుంచే హెచ్-1బీ, హెచ్-4 దరఖాస్తుదారుల ఖాతాల తనిఖీ
- గత ఐదేళ్ల పోస్టులు, కామెంట్లపై కాన్సులర్ అధికారుల పరిశీలన
- భారతీయ ఐటీ నిపుణులపై ఎక్కువ ప్రభావం
- వీసా స్టాంపింగ్ ఆలస్యం అయ్యే అవకాశముందన్న ఆందోళనలు
- జాతీయ భద్రత కోసమేనని అమెరికా స్పష్టం



న్యూఢిల్లీ: హెచ్-1బీ, హెచ్-4 వీసాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను నేటి నుంచి తప్పనిసరిగా తనిఖీ చేయనున్నట్లు అమెరికా స్టేట్ డిపార్టుమెంట్ ప్రకటించింది. డిసెంబర్ 15 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని, వీసా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రొఫైల్స్, వారు చేసిన పోస్టులు, వ్యాఖ్యలను కాన్సులర్ అధికారులు పరిశీలిస్తారని వెల్లడించింది. ఇప్పటికే విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లకు అమలులో ఉన్న సోషల్ మీడియా స్క్రీనింగ్ విధానాన్నే ఇప్పుడు తాత్కాలిక ఉద్యోగ వీసాలకు విస్తరించారు. కొత్త నిబంధన ప్రకారం, వీసా అభ్యర్థులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ సెట్టింగ్స్‌లో ఉంచాల్సి ఉంటుంది. కనీసం గత ఐదేళ్లుగా చేసిన పోస్టులు, ఫోటోలు, వీడియోలు, కామెంట్లను పరిశీలనకు తీసుకుంటారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విటర్), యూట్యూబ్, లింక్డిన్ వంటి ప్రధాన ప్లాట్‌ఫార్మ్‌లలోని కంటెంట్‌ను అధికారులు రివ్యూ చేయనున్నారు. ఈ నిర్ణయంతో భారతీయ ఐటీ నిపుణులే ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. హెచ్-1బీ వీసా హోల్డర్లలో 70 శాతానికి పైగా భారతీయులే కావడంతో, వీసా ఇంటర్వ్యూలు,

(మిగతా 2వ పేజీలో)

# త్వరలో మంత్రివర్గ ప్రక్షాళన



వేదికపైకి ఆహ్వానించలేదని చెప్పారు. అయితే, మంత్రులను కూడా పిలిస్తే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు ఐఏఎస్ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. గ్లోబల్ సమ్మిట్‌ను ప్రతి ఏడాది నిర్వహించాలా అనే అంశంపై ఆలోచన చేస్తున్నామని, బీసీ ప్రైవేట్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని రాహుల్ గాంధీకి సూచించినట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగా నియామకాలను పెండింగ్‌లో ఉంచామని చెప్పారు. బీఆర్ఎస్ రాజకీయంగా ముగిసిన అధ్యాయమని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని కవిత దగ్గర నుంచి చూసిన వ్యక్తి కావడంతో ఆమె మాటలను ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. కేసీఆర్ ఇమేజ్ కేటీఆర్‌కు రాలేదని, హరీశ్‌రావుకు రాజకీయంగా దెబ్బ తప్పదని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాను డబ్బులతో మేనేజ్ చేస్తున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాన్ని ముందే అంచనా వేసే కేసీఆర్ ప్రచారానికి రాలేదని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీకి ఎప్పుడూ అనుకూల వాతావరణం లేదని స్పష్టం చేశారు. బీజేపీకి చాలా నియోజకవర్గాల్లో కేడర్ కూడా లేదని, ఆ పార్టీ ఎమ్మెల్యేలు పక్కచూపులు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. అయితే, కాంగ్రెస్ కొన్ని విలువలను పాటిస్తున్నందున రాజకీయంగా అవకాశాలు ఇవ్వడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ భవిష్యత్తుపై కూడా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి విజనరీ నాయకుడని, ఫోర్త్ సిటీ పూర్తయితే దేశంలోని ఏ నగరమూ హైదరాబాద్‌తో పోటీ పడలేదన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు రూపొందించామని, టెస్లాను హైదరాబాద్‌కు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇన్వెస్టర్ల దృష్టి హైదరాబాద్‌పైనే ఉందని, రాబోయే మూడేళ్లలో హైదరాబాద్ దేశంలోనే నంబర్‌వన్ నగరంగా అవతరిస్తుందని మహేశ్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# న్యాయ వ్యవస్థకు సాంకేతికత తోడ్పాటుగా ఉండాలి: సీజేఐ సూర్యకాంత్



కటక్ (ఒడిశా): నూతన సాంకేతికత న్యాయస్థానాల తీర్పును మరింత సమర్థంగా చేయాల్సిందే గానీ, మానవ విచక్షణను అధిగమించే స్థాయికి వెళ్లకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఆదివారం ఒడిశాలోని కటక్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, టెక్నాలజీ న్యాయమూర్తుల నిర్ణయాలకు సహాయకారిగా ఉండాలే తప్ప ప్రత్యామ్నాయంగా మారకూడదన్నారు. దేశవ్యాప్తంగా దిగువ కోర్టుల నుంచి అత్యున్నత న్యాయస్థానం వరకు పెండింగ్ కేసుల భారం న్యాయవ్యవస్థను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందని సీజేఐ ఆవేదన వ్యక్తం చేశారు. పైస్థాయిలో ఏర్పడే అడ్డంకులు దిగువ స్థాయిలపై మరింత భారాన్ని మోపుతున్నాయని, దీని ప్రభావం న్యాయం ఆలస్యం కావడంగా బయటపడుతోందన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనాలంటే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం అత్యంత అవసరమని సీజేఐ పేర్కొన్నారు. అవసరానికి తగినన్ని న్యాయస్థానాలు, సిబ్బంది లేకుంటే ఎంత చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థ అయినా నిలబడలేదని వ్యాఖ్యానించారు. ఆధునిక సాంకేతికతతో న్యాయవ్యవస్థకు ఎన్నో సౌకర్యాలు లభిస్తున్నప్పటికీ, అదే సమయంలో కొత్త సవాళ్లూ ఎదురవుతున్నాయని సీజేఐ చెప్పారు. డీప్‌ఫేక్‌లు, డిజిటల్ అరెస్టులు పెరుగుతున్న ఈ కాలంలో న్యాయస్థానాలు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పేదలు, వృద్ధులు, అంచున ఉన్న వర్గాలను పట్టించుకోని సంస్కరణ అసలు సంస్కరణే కాదని, అది సమాజాన్ని ముందుకు కాకుండా వెనక్కి నడిపే ప్రమాదం ఉందని సీజేఐ హెచ్చరించారు. న్యాయం అందరికీ సమానంగా అందేలా వ్యవస్థను ఆధునీకరించడమే లక్ష్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# మీ ఇంటి పంచాయితీలో నన్నెందుకు లాగుతారు?: కవితపై జగ్గారెడ్డి ఆగ్రహం

**హరీశ్ రావుతో విభేదాలంటూ కవిత తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న జగ్గారెడ్డి**

**వైఎస్సార్ ఆహ్వానం మేరకే కాంగ్రెస్‌లో చేరానని వెల్లడి**

**తన అసహనానికి కారణం మే నెలలో బయటపెడతానన్న జగ్గారెడ్డి**



టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై తీవ్రస్థాయిలో స్పందించారు. మంత్రి హరీశ్ రావు మీద కోపంతోనే తాను కాంగ్రెస్‌లో చేరానంటూ కవిత సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీన్ని పూర్తిగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, తాను పార్టీ మారడానికి గల కారణాలను వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆహ్వానం మేరకే తాను, తన భార్య నిర్మల కాంగ్రెస్ పార్టీలో చేరామని జగ్గారెడ్డి తెలిపారు. “అప్పట్లో సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో నా దూకుడు చూసి, నా రాజకీయం నచ్చిన వైఎస్సార్.. మిత్రుడు జెట్టి కుసుమ్‌కుమార్ ద్వారా కబురు పంపారు. కాంగ్రెస్‌లోకి వస్తే సంగారెడ్డికి ఐఐటీ, పటాన్‌చెరు-సంగారెడ్డికి నాలుగు లేన్ల హైవే ఇస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీతోనే నేను పార్టీ మారాను. అంతే తప్ప, హరీశ్ రావుపై కోపంతో కాదు” అని ఆయన వివరించారు. ఆ సమయంలో కవితకు రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలియవని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ కూతురు కాబట్టి ఆమె లీడర్ అయ్యారని, తాను మాత్రం స్వయంగా ఎదిగానని అన్నారు. “మీ ఇంటి పంచాయతీలో నన్ను ఎందుకు ఇరికిస్తారు?” అని కవితను ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో తనకు, హరీశ్ రావుకు మధ్య రాజకీయ పోరాటం ఎప్పుడూ ఉంటుందని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఈ మధ్య తాను కొంత డిస్టర్బ్‌గా ఉన్నానని జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “కొందరు జగ్గారెడ్డి సీఎం అవుతాడని అంటే చిరాకు వస్తోంది. అందుకే నా ఫొటోలు కాకుండా కేవలం రాహుల్ గాంధీ ఫొటో మాత్రమే పెట్టాలని చెప్పాను. నా ఈ అసహనానికి కారణమైన వారి గురించి మే నెలలో వెల్లడిస్తాను. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేది లేదు” అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ పంచాయతీ పోరులో విషాదం... పోలింగ్‌కు ముందే అభ్యర్థి మృతి, ఓటేశాక ఓటరు మరణం!

**తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో అపశ్రుతులు**

**పోలింగ్‌కు ముందు గుండెపోటుతో సర్పంచ్ అభ్యర్థి మృతి**

**ఓటు వేసిన అనంతరం కుప్పకూలి ఓటరు కన్నుమూత**

**ఓటమి పాలవడంతో పంచిన డబ్బులు తిరిగి వసూలు చేసిన అభ్యర్థి**

**ప్రత్యర్థి డబ్బులు పంచుతున్నారని సెల్ టవర్ ఎక్కి నిరసన**



తెలంగాణలో ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్‌లో పలు విషాద, వింత ఘటనలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ ప్రారంభానికి కొద్ది నిమిషాల ముందు ఓ సర్పంచ్ అభ్యర్థి మరణించగా, మరోచోట ఓటు వేసిన వెంటనే ఓ వృద్ధుడు కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. వివరాల్లోకి వెళితే, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనసాగర్ గ్రామంలో సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న డి. నాగరాజు, పోలింగ్‌కు ముందు మృతి చెందారు. ఎన్నికల ప్రచారంతో తీవ్ర ఒత్తిడికి గురైన ఆయన, శనివారం రాత్రి అస్వస్థతకు గురయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఇదే తరహాలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో మరో విషాదం జరిగింది. పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి బయటకు వచ్చిన సోలిపేట బుచ్చయ్య (70) అనే వృద్ధుడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినా, అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని కుమార్తె రాములమ్మ వెంకన్నగూడ గ్రామంలో వార్డు సభ్యురాలిగా పోటీలో ఉన్నారు. కాగా, ఆదివారం జరిగిన రెండో విడత పోలింగ్‌లో 193 మండలాల పరిధిలో 3,911 సర్పంచ్, 29,917 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 57.22 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## రెండోవిడతలో రికార్డు ఓటింగ్

జరగనుంది. రెండో విడతలో 3,911 పంచాయతీలకు, 29,917 వార్డు సభ్య స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 54.40 లక్షల మంది ఓటర్లలో 46.70 లక్షల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 91.72 శాతం పోలింగ్ నమోదుకాగా, ఖమ్మం జిల్లా 91.21 శాతంతో తర్వాతి స్థానంలో నిలిచింది. నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతంతో అత్యల్ప పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్ల పాల్గొనడం విశేషంగా కనిపించింది. పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం మహిళా ఓటర్లలో 23.93 లక్షల మంది ఓటు వేశారు. పలు జిల్లాల్లో మహిళలు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత లెక్కింపు ప్రారంభమైంది. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు గతంతో పోలిస్తే తక్కువగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఫలితాల వెల్లడి అనంతరం గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఉపసర్పంచ్‌లను ఎన్నుకున్నారు. మొత్తంగా రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎన్నికల సంఘం వెల్లడించింది.

## జలహక్కుల కోసం బీఆర్ఎస్ పోరు

బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ మౌనంగా ఉన్నాయని విమర్శలు గుప్పించింది. తెలంగాణ రైతుల సాగునీటి హక్కులను కాపాడేందుకు ప్రజా ఉద్యమమే ఏకైక మార్గమని బీఆర్ఎస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన నిరసనలు, ఉద్యమ రూపురేఖలపై 19న జరిగే సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## బీజేపీ డీఎన్ఏలోనే ఓటు దొంగతనం: రాహుల్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చట్టాన్ని మార్చుతామని ప్రకటించారు. సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న పోరాటమే దేశ రాజకీయాల దిశను నిర్ణయిస్తుందని రాహుల్ వ్యాఖ్యానించారు. బలంతో కాదు, నిజాయితీతోనే చివరకు విజయం సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ప్రజా తీర్పును దోచుకుంటున్నారని బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలోనూ స్పందించిన రాహుల్ గాంధీ, డబ్బు, భూములు, వ్యవస్థలు, హక్కులు, ఉద్యోగాలు, చివరికి ఓటు కూడా దోచుకోవడం బీజేపీకి అలవాటేనని ధ్వజమెత్తారు. ప్రజలను దోచుకొని అధికారానికి ఎక్కడం ఆ పార్టీ విధానమని విమర్శించారు. మహాధర్నాలో పాల్గొన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, దేశ ప్రజల హక్కుల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ భావజాలం దేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని, దీనికి వ్యతిరేకంగా ఐక్య పోరాటం అవసరమని ఆయన అన్నారు.

## హెచ్-1బీ వీసాలకు సోషల్‌మీడియా స్క్రీనింగ్

స్టాంపింగ్ ప్రక్రియలో ఆలస్యం జరిగే అవకాశముందని చెబుతున్నారు. కొన్నిసార్లు సోషల్ మీడియా కంటెంట్ ఆధారంగా వీసా ఆమోదం ఆలస్యం కావడం లేదా తిరస్కరణకు గురయ్యే ప్రమాదం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ విధానం ప్రైవసీ హక్కులపై ప్రభావం చూపుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నప్పటికీ, అమెరికా ప్రభుత్వం మాత్రం జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకునే ఈ చర్యలు అవసరమేనని స్పష్టం చేస్తోంది. అభ్యర్థుల ఆన్‌లైన్ ప్రవర్తన ద్వారా భద్రతా సంబంధిత అంశాలను ముందుగానే గుర్తించవచ్చన్నది అధికారుల వాదన. ఇప్పటికే ఎఫ్-1, జే-1 వీసాల విషయంలో అమలవుతున్న నిబంధనను హెచ్-1బీ, హెచ్-4 వీసాలకు విస్తరించడం వల్ల, అమెరికాలో ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న విదేశీ ప్రొఫెషనల్స్ సోషల్ మీడియా వాడకంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

**బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ నియామకం**

**నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు**

**ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్**

**వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. “బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది” అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇప్పటివరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే.

## హైదరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్... భారీగా పట్టుబడ్డ మందుబాబులు!

హైదరాబాద్ నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వీకెండ్‌లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 850 మందికి పైగా పట్టుబడినట్లు ఆదివారం పోలీసులు వెల్లడించారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలను ముమ్మరం చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 12, 13 తేదీల్లో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 460 మందిని పట్టుకున్నారు. వీరిలో 350 మంది ద్విచక్ర వాహనదారులు, 25 మంది ఆటో డ్రైవర్లు, 85 మంది కార్ల డ్రైవర్లు ఉన్నారు. ఇక సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రైవ్‌లో 407 మంది పట్టుబడ్డారు. వీరిలో 290 మంది ద్విచక్ర వాహనదారులు, 90 మంది కార్ డ్రైవర్లు, 18 మంది ఆటో డ్రైవర్లు, 9 మంది భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. డ్రంక్ డ్రైవింగ్ విషయంలో ఏమాత్రం సహించేది లేదని, ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# అమృత్ 2.0 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీదేవి**
**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**
**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 15 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %ఐ% అర్బన్ డెవలప్మెంట్(ఎంఏ%ఐ%యూడీ) సెక్రటరీ శ్రీదేవి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని అర్బన్ లోకల్ బాడిల్లో అమృత్ 2.0 కింద చేపట్టిన పనుల పురోగతిపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్), మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.అమృత్ 2.0 కింద నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ వేసే పనులను మొదలు పెట్టగా, అన్ని జిల్లాల వారీగా పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంఏ %ఐ% యూడీ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ.. అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనులను వేగంగా పూర్తి చేసేందుకు కావలసిన సామగ్రి అందుబాటులో ఉండాలని, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అమృత్ 2.0 కింద సిరిసిల్ల నియోజకవర్గంలో రూ. 100 కోట్ల నిధులతో నీటి ట్యాంకులు, పైప్ లైన్ పనులు మొదలు పెట్టారని, ఆయా పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని సూచించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో రూ.13 కోట్లతో చేపట్టిన పనుల పురోగతిపై అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, పబ్లిక్ హెల్త్ డీఈ వరుణ్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు:జిల్లా ఎస్పీ

మేకార్తి దినపత్రిక, డిసెంబర్15 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



జిల్లాలో అక్రమ మద్యంపై నిఘా ఉంచి 98 కేసులలో 1525 లీటర్ల మద్యం సిజ్.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కఠినంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 11 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే అక్రమ మద్యం విక్రయం,రవాణాపై నిఘా ఉంచి ఆకస్మిక దాడులు నిర్వహించి 98 కేసుల్లో 1525 లీటర్ల అక్రమ మద్యంను సీజ్, రూ. 23,28,500/- నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నవారు,గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిని 224 కేసుల్లో 782 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు పూర్తి సహకారం అందిస్తూ స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం

**- శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15, వేములవాడ ఆర్ సి ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క%-%సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో భక్తుల రద్దీ నెలకొంది.భక్తులు ఆలయానికి రాగానే ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, అనంతరం అభిషేకాలు, అన్నపూజ, చండీ హోమం, నిత్య కళ్యాణం, సత్యనారాయణ వ్రతం వంటి వివిధ పూజలు, వ్రతాలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షించారు. కోడె క్యూ లైన్లు, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, తాగునీటి సదుపాయాలు, ఆలయ ప్రాంగణంలోని ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా భక్తులకు ముఖ్యమైన సూచనలు చేశారు. కోడె మొక్కులు చెల్లించే సమయంలో కోడెపై కుంకుమ చల్లరాదని, కళ్ళల్లో పడుతుందని హానికరమని తెలిపారు. అలాగే పువ్వులను దారంతో కట్టి కోడె మెడలో వేయడం వల్ల, ఇతర కోడెలు వాటిని తినే సందర్భంలో ఆ దారం పేగుల్లో చుట్టుకుని ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని భక్తులు గమనించాలని సూచించారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వారి వెంట ఏ ఈ ఓ శ్రావణ్ కుమార్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ పరిశీలకులు ఎడ్ల శివ సాయికుమార్ మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది ఆలయ ఉద్యోగులు ఉన్నారు

# వెలమల చూపు సురభి గాంధీ వైపు

**- ప్రచారంలో దూసుకుపోతున్న గాంధీ**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15 సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ మహిపాల్



పద్మనాయక వెలమ సంక్షేమ మండలి ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న సురభి గాంధీ వైపు అందరి మద్దతు ఉన్నట్టుగా తెలుస్తోంది ప్రచారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అందర్నీ కలుస్తూ అందరి మద్దతు కూడగట్టే విషయంలో గాంధీ రావు ముందంజలో ఉన్నట్టుగా తెలుస్తుంది . జిల్లావ్యాప్తంగా పద్మనాయక కుటుంబ సభ్యులందరి కలుస్తూ ప్రచారంలో హోరెత్తిస్తున్నారు ఇప్పటికే అన్ని మండలాలు అన్ని గ్రామాలు వెళ్లి అందరిని కలవడం జరిగిందన్నారు ఎక్కడికి వెళ్లినా గాంధీ కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ నీదే గెలుపు అని పద్మనాయక కుటంబ సభ్యులందరూ చెప్పడం జరుగుతుంది

# అర్ధరాత్రి వసతిగృహంలో ఒక్కసారిగా అలజడి.. పరుగులు పెట్టిన జనం.. గుండెలు ఆగే సీన్.!

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15, వేములవాడ ఆర్ సి ప్రతినిధి



రా జన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ దేవస్థానానికి ప్రతిరోజు వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తుంటారు. అంతేకాకుండా ఒకరోజు ఇక్కడనే నిద్రిస్తారు.అలయ వసతిగృహాలలోనే భక్తులు ఉంటున్నారు. ముఖ్యంగా పార్వతిపురంలో ఉన్న వసతిగృహల్లో ఎక్కువ మంది భక్తులు ఉంటున్నారు. ఈ క్రమంలోనే వారం రోజుల క్రితం ఒక పాము ఆలయ ప్రాంగణంలోనే కనిపించింది. భక్తులు చూసి వెంటనే సిబ్బందికి సమాచారం ఇచ్చారు.స్నేక్ క్యాచర్ పామును పట్టుకుని దూర ప్రాంతాలకి తీసుకువెళ్ళి వదిలిపెట్టారు. తాజాగా ఆదివారం పార్వతీపురం అలయ వసతిగృహంలోనే మరో పాము కనిపించింది. సిబ్బంది వసతి గృహన్ని శుభ్రపరుస్తుండగా నాగుపాము ఒకేసారి బుసలు కొట్టింది. దీంతో అక్కడ ఉన్న భక్తులందరూ పరుగులు తీసారు. సిబ్బంది జగదీష్ అనే స్నేక్ క్యాచర్కి సమాచారం ఇవ్వడంతో వసతి గృహానికి వచ్చి పామును పట్టుకున్నాడు.సుమారుగా ఇరవై నిమిషాల పాటు పాము అటూ ఇటూ తిరిగింది. అతికష్టం మీద పామును పట్టుకుని ఒక సంచిలో వేసి వేములవాడ శివారులో వదిలిపెట్టారు. వారం రోజులలోనే రెండు నాగుపాములు వసతిగృహల్లో కనిపించడంతో భక్తులు మరింత అందోళనకు గురి అవుతున్నారు. ఇక్కడ పాములు ఉండే అవకాశం ఉందని భయదుతున్నారు.స్నేక్ క్యాచర్తో ఈ ప్రాంతాన్ని మొత్తం గాలించి పూర్తి స్థాయిలో పాములని పట్టుకుని దూర ప్రాంతాలలో వదిలిపెట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నా బలం నా బలగం సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించండి

**- మంద బాల్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కొండాపూర్ గ్రామం లో ఒక్కడినే ఇండిపెండెంట్ గా మీ ముందుకు వస్తున్న నాన్ను నడిపించడానికి వెనుక ఏ పెంతందారు లేరు నా బలం మీరు నా బలగం మీరు ఈ గ్రామంలో ఏ సమస్య వచ్చిన నేను ముందుండి తీరుస్తా మాట తప్పం మడమ తిప్పం మా లక్ష్యం గ్రామభివృద్ధి పదవిలో లేకముందే గ్రామంలో ఎంతో మందికి కష్టాలలో తోడుండి నడిచిన వన్నీ గ్రామంలో ప్రజల సమస్యలపై పట్టున వన్ని ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి పట్టం కట్టండి మన గ్రామానికి అభివృద్ధి బాటలో పరిగెతించి బంగారు భవిషతునీ మన యువత చేతిలో పెడతా అబద్ధపు హామీలను నమ్మి ఆగం కాకండి మీ అమూల్యమైన ఓటు ఫుట్బాల్ గుర్తు పైన వేసి నన్ను ఆశీర్వదించండి మీ మంద బాల్ రెడ్డి

# ఉక్కుమనిషి, సమైక్యతా శిల్పి ... సర్దార్ వల్లభాయ్ పటేల్

**- వికుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి:



భారతదేశ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 75 వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోంమంత్రిగా మరియు భారతదేశ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందారని, దేశ చరిత్రలోనే అత్యంత సంక్లిష్ట సమయంలో విభజన పరిస్థితుల్లో పటేల్ కృషి మరువలేనిదని, దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడిన తీరు సాటిలేనిదని, బ్రిటిష్ పాలకుల కుయుక్తులతో ముక్కలు కాకుండా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేశారని, స్వాతంత్ర్యానంతరం 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలకపాత్ర పోషించారని, దేశ సమగ్రతకు కృషి చేశారని, రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర పోషించారని, సమైక్య భారత నిర్మాతగా, ప్రధాన శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారని, ఉక్కుమనిషిగా అందరికీ సుపరిచితమైన సర్దార్ వల్లభాయ్ పటేల్ క్లిష్ట పరిస్థితుల్లో గట్టి నిర్ణయాలు తీసుకొని మెరుగైన పాలన అందించడంలో ఆయనకు ఆయనే సాటి అని పేరు తెచ్చుకున్నాడని, స్వాతంత్ర భారత తొలి ఉప ప్రధానిగా ,హోం మంత్రిగా, బర్దోలీ వీరుడు గా సర్దార్ వల్లభాయ్ పటేల్ సుపరిచితుడని, రైతుల పన్నుల పెంపునకు వ్యతిరేకంగా నాయకత్వం వహించి విజయం సాధించారని, గుజరాత్ మహిళలు సర్దార్ అనే బిరుదును ఆయనకు ఇచ్చారని, 1924 లో అహ్మదాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎన్నికై పారిశుద్ధ్యం, నీటి సరఫరా మెరుగుదలకు కృషి చేశారని, స్వాతంత్ర్యానంతరం వందలాది సంస్థానాలను శాంతియుతంగా, దృఢ సంకల్పంతో భారతదేశంలో విలీనం చేసి ఆధునిక భారతదేశంలో నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించారని, పటేల్ నాయకత్వం దార్శనికత భారత దేశ ఐక్యతకు జాతీయ గుర్తింపునకు పునాదివేసిందని, 1950 డిసెంబర్ 15 న పటేల్ గుండెపోటుతో మరణించాడని, ఉక్కుమనిషిగా, సమైక్యతా శిల్పిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని" పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిద్దెల యాదగిరికి అవార్డు

**ఈటి టెక్ ఎక్స్ ఎక్స్పో బ్రెయిన్ ఫీడ్ కార్యక్రమం స్కూల్ ఫస్ట్ యాప్ , ట్రస్మా సంయుక్త ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15



హైదరాబాద్ లో నిన్న 13 డిసెంబర్ రోజున జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎక్స్పో ను ఆరంభించారు. ఈ సందర్భంగా డి ఎస్ ఎం స్కూల్ సిద్దిపేట కరస్పాండెంట్ మిద్దెల యాదగిరికి స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డును ప్రదానం చేసినారు. వీరు ట్రస్మా జాయింట్ సెక్రటరీ గా సేవలు అందిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా ట్రస్మా సభ్యులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమాలు నిసా సలహాదారు డాఎం జె. ఎస్. పరంజ్యోతి' ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి , గౌర వాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు గారలు పాల్గొన్నారు మిద్దెల యాదగిరి గత 34 ఏళ్లుగా సిద్దిపేటలో పాఠశాల నడుపుతూ విద్యారంగంలో కృషి చేస్తూ ఉన్నారు.వీరి వద్ద చదువుకున్న వారు ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడినారు.గతంలో మిద్దెల యాదగిరి పలు పురస్కారాలను అందుకున్నారు.

# మున్నూరు కాపు ముద్దుబిడ్డ లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్



**మేకార్తి దినపత్రిక నవంబర్ 15 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్**

నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ పోతుల రమేష్ గారికి ఆ గ్రామ మున్నూరు కాపు సభ్యులందరూ కలిసి పూలదండ వేసి శాలువా కప్పి గౌరవంగా సత్కరించు కున్నారు తదనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మున్నూరు కాపుల అందరికీ మరియు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ మన గ్రామంలోని ప్రజలకు ఎ ఇబ్బందులు ఉన్న ఏ అవసరాలు వచ్చినా మీ వెన్నంటూ ఉండి తీరుస్తానని మాట ఇచ్చారు. ఇందులో మున్నూరు కాపు అధ్యక్షులు ఉడుత రవి ఉపాధ్యక్షులు పోతుల బిక్షపతి మరియు మున్నూరు కాపు సభ్యులందరూ పాల్గొన్నారు

# రంగయ్యపల్లి సర్పంచ్ గా కుసునం నిర్మల రవీందర్ రెడ్డి...



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 15:**

రాష్ట్రంలో జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రంగాయపల్లి సర్పంచ్ గా కుసునం నిర్మల రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికలు నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో 44 ఓట్లతో నిర్మల రవీందర్ రెడ్డి గెలుపొందినట్టు అధికారులు ప్రకటించి సర్టిఫికెట్ ను అందజేశారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు వారిని అభినందించారు. ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించిన ఊరు ప్రజల అందరికీ నిర్మల రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మల్యాల సర్పంచ్ని సన్మానించిన కేటీఆర్...



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 25 చందుర్తి ప్రతినిధి**

చందుర్తి మండలం మల్యాల గ్రామ నూతన సర్పంచ్గా ఎన్నికైన మాందాల శారద అబ్రహంను సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అభినందించారు. సిరిసిల్లలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాందాల శారద అబ్రహంను అభినందించి సన్మానించారు. జ్ఞాపికను అందించారు. వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చలిమెడ లక్ష్మీ నర్సింహా రావు, బీఆర్ఎస్ చందుర్తి మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, ఈర్ల పల్లి రాజు పాల్గొన్నారు.

# బీ ఆర్ స్ పార్టీ తరపున అండగా ఉంటాం: కేటీఆర్...



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15,వేములవాడ ఆర్ సి ప్రతినిధి**

సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో గుండెపోటుతో మరణించి కూడా విజయం సాధించిన వేములవాడ మండలం చింతల్తానాకు చెందిన చర్ల మురళి కుటుంబాన్ని మాజీమంత్రి, సిరిసిల్ల ఏమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. సోమవారం ఆయన గ్రామానికి చేరుకుని మురళి చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని, భరోసా ఇస్తున్నామని కేటీఆర్ హామీ ఇచ్చారు. మురళి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15, రాజన్న సిరిసిల్ల జిల్లాప్రతినిధి**

రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ ఖాతం అయ్యింది..రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి రెండవ విడుతలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది..మూడో విడత గౌరవ పరంగా గెలవాలని కేటిఆర్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు..కేటీఆర్ కేవలం పరువు కోసం ఆత్మీయ సమ్మేళనం పెట్టుకున్నాడు..మూడో విడుత జరిగే ఎన్నికల ప్రచారంలో కోసమే కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశాడు..జిల్లాలో 80 దాటలేదు 60 దగ్గరే బిఆర్ఎస్ ఆగింది..కానీ కేటీఆర్ మాత్రం 83 స్థానాలు గెలిచాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు..జిల్లాలో 83 సీట్లు గెలిచామంటున్నావు, పేర్లు చెప్తావా కేటీఆర్..ఎన్నికల్లో గెలువ లేక తప్పుడు అంకెల గారడీతో కేటిఆర్ పరవు నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నాడు.. నియోజకవర్గంలో ఒక్క సీటు ఎక్కువ గెలిచి పరువు కాపాడుకో.మూడు విడుతల అయ్యాక ఆత్మీయ సమ్మేళనం పెట్టుకోవాలి కానీ రెండు విడుతల్లో పోయిన పరువు కాపాడుకోవడం కోసం కేటిఆర్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు..కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి..రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదిస్తుస్తే కేటీఆర్ చూస్తూ ఓర్వలేక పోతున్నారు..2009 లో కేటీఆర్ నువ్వు గెలిచింది కేవలం 175 ఓట్ల తేడాతో ఆది మరిచిపోకు నేను ఓడిన గెలిచిన ప్రజల మధ్యే ఉన్నాను మీలాగా ప్రజలను విడిచి పట్టణంకి పారిపోలేదు..యువరాజుగా చక్రం తిప్పిన నువ్వు 2023 ఎన్నికల్లో నీకు మెజారిటీ ఎందుకు తగ్గింది మీ బిఆర్ఎస్ పార్టీలో ఇంకా ఎవరు ఉంటారు మీ స్వంత చెల్లి మీ పార్టీని వదిలు పోయింది..కవిత కామెంట్స్ కే సమాధానం చెప్పుకోలేకపోతున్నావు.మీలాగా సర్పంచ్ లను ఇబ్బందులకు గురిచేయం.కెటిఆర్ ఫ్రస్టేషన్ లో ఏదో మాట్లాడుకుంటున్నాడు. నీవు యువరాజుగా ఉన్నప్పుడే నీ మెజారిటీ 89 వేల నుండి 27 వేలకు దిగజారింది.కేటీఆర్ హత్య రాజకీయాలపై మాట్లాడడం హాస్యాస్పదం..వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయకుని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే, చంపడానికి యత్నిస్తున్న మీరు హత్యా రాజకీయాల గూర్చి మాట్లాడతారా ఒక దళిత నాయకునిపై దాడి చేసింది మీ బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది అనే అక్కసుతో కదా కేటీఆర్ ఇంకా మీరు హత్య రాజకీయాలపై మాట్లాడుతున్నార..?రాష్ట్రంలో ఖతమైంది బిఆర్ఎస్ పార్టీ.గ్రామాల్లో



సర్పంచ్ లు ప్రమాణ స్వీకారం చేయలేదు ఇంకా మూడవ విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి కాలేదు కానీ కేటీఆర్ కు అప్పుడే లీగల్ సెల్ ఏర్పాటు చేస్తాను అంటున్నారు..భూ కబ్జాలపై మీ చెల్లి వేసిన ప్రశ్నల వర్షానికి సమాధానం చెప్పు.లీగల్ సెల్ పార్టీని కాపాడుకోవడానికే.అధికారం అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు వేధించారు.రెండు విడతల్లో రాష్ట్రంలో జిల్లాలో కాంగ్రెస్ దే హవా.మీ ఇంటి పత్రికలో రాయకుంటే మేము ఏం చేస్తాం..ఎన్నికల సమయంలోనే రాజకీయాలు..మొదటి రెండు దశల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ దుందుభిగించారు..వేములవాడ నియోజకవర్గంపరిధిలో మీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి స్వంత ఊరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు..బీజేపీ అభ్యర్థి స్వంత ఊరిలో,గత మీ పార్టీ ఎమ్మెల్యే ఊరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచారు%ొ%ఎనిమిది లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని పెట్టిపోయావు.మీరు పదేళ్ళలో పది రేషన్ కార్డులు ఇవ్వలేదు.మొదటి, రెండో దశల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించింది, మూడవ దశలో కూడా మేమే మెజారిటీ స్థానాలు సాధిస్తాం.మీ ప్రభుత్వం బకాయిలు చెల్లించింది కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజాస్వామ్యలో ఎన్నికల వరకే రాజకీయాలు.మీరు చేసిన రుణమాఫీ మిత్తులకే సరిపోయింది.8 లక్షల కోట్ల అప్పు పెట్టిన అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళ్తున్నాం.అంకెల గారడితో ప్రజలను మభ్యపెడుతున్నారు.మూడో విడతలో కూడా కాంగ్రెస్ దే పైచేయి. అబద్ధపు ప్రచారాలు సరికాదు కేటీఆర్..

# జిల్లాల్లో రైస్ మిల్లు ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వలస కార్మికులకు సామాజిక భద్రత కరువైంది.

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15 కరీంనగర్**

పెద్దపల్లి - కరీంనగర్ జిల్లాల్లో వలస కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుంది. శ్రమను దోచుకుంటున్నారు పట్టించుకోని కార్మిక అధికారులు అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆరోపించారు వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని రైస్ మిల్లు. ఇటుకబట్టి యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లులో. ఇటుకబట్టిలో వలస కార్మికులను అతి



తక్కువ రేటుకు తీసుకొని వచ్చి రాత్రి .పగలు పనిచేయించుకుంటూ వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా కనీస భద్రత కల్పించకుండా రాత్రి. పగలు పనిచేయకుండా వాళ్ళ శ్రమను దోపిడీ దోచుకుంటున్నారని మండిపడ్డారు. వలస కార్మికులను ఇటుకబట్టి కార్మికులను ట్రాక్టరులపై.లారీల పైన మార్కెట్ కు నిత్యవసరాల కోసం తరలిస్తూ సందర్భంలో ఒక్క ట్రాక్టర్లో 60. 70 మందిని తరలించి నిత్యవసరాలు సరుకులను తీసుకొని వచ్చే సమయంలో ట్రాక్టర్. లారీలలో ప్రమాదాలకు కార్మికులు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఏ అధికారి కూడా ఈ సంఘటనపై విచారణ చేపట్టకపోవడం దారుణమని ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు వెంటనే విచారణ జరిపించి ప్రభుత్వం చర్య తీసుకొని ఇలాంటి సంఘటనలు జరగకుండా యజమానులపై నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నాగపురి గ్రామం ప్రచారంలో పల్లా.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 14 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

జనగామ నియోజకవర్గ పరిధిలోని చేర్యాల మండలం లి నాగపురిలి గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు సభ్యులకు ఓటు వేసి గెలిపించాలని అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.



# చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15 ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బోదాసు దేవరాజు %ం/శీ% నర్సయ్య,37 సం "లు కులం:వడ్డెర,%తీ/శీ% గోపాలపల్లి గూడెం గ్రామం అనునతడు గత సంవత్సరం నుండి తన భార్య మౌనిక పుట్టింటికి వెళ్లి కాపురానికి రావడం లేదని కొన్ని రోజులుగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది తేదీ 11-12-2025 రోజు రాత్రి ఇంట్లోంచి బయటకు వెళ్లి గూడెం గ్రామ శివారులోని చెట్టుకు ఉరి పెట్టుకొని చనిపోయాడని మృతుని తండ్రి బోదాసు నర్సయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినామని ముస్తాబాద్ %ంఱ% గణేష్ తెలిపినారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు కేంద్రం బిల్లు!

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**

దిల్లీ: గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్సభలో సభ్యులకు ఇచ్చింది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. గ్రామీణ



ఉపాధికి ప్రత్యామ్నాయ పథకాన్ని కూడా తెరపైకి తీసుకురానున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇటీవలే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రం.. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్గార్ యోజనగా మార్చింది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15 జగిత్యాల**



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పూజ మహెూత్సవ%శీ%లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు%ొ

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

**– గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది ఎమ్మెల్యే మెఘా రెడ్డి**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**
మూడవ విడత ఎన్నికల ప్రచారంలో చివరి రోజు పాల్గొని ప్రచారం చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచులతో కొందరు సన్నాసులు చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ ఫోటోలు దిగుతూ ప్రజల ముందు నిస్సిగ్గుగా నీతులు వల్లిస్తున్నారని ఇలాంటి రాజకీయ వ్యభిచారానికి పాల్పడి నాయకులను ప్రజలు ఎప్పటికీ నమ్మబోరని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం, జనంపల్లి,బూడిదపాడు, పాతసుగుర్,కొత్త సూగూరు, యాపర్ల,గుమ్మడం, గుమ్మడంతాండ,అయ్యవారిపల్లి, పాత పల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేకి స్వాగతం పలుకుతూ డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ పూల వర్షం కురిపించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో నాయకులుగా చలామణి అయ్యే కొందరు చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారానికి తెర లేపారని ఆయన అన్నారు.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి పనిచేసే వారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొనే వారిని దగ్గరకు కూడా రానివ్వకూడదన్న మాటలను కొందరు సన్నాసులు వక్రీకరించి శునకానందం పొందుతున్నారని ఆయన అన్నారు.ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన నీచ రాజకీయాలు చేసిన గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువగా ఉందని నేడు సర్పంచులుగా నిలబడిన అభ్యర్థులు ఎవరు అధైర్య పడకూడదని అంతిమంగా మనమే విజయం సాధిస్తామని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల,ఉచిత కరెంటు,ఉచిత ఆర్టీసీ బస్సు,మహిళలకు వడ్డీ లేని రుణాలు,సన్న బియ్యం పంపిణీ,ఉన్నత విద్య,మెరుగైన వైద్యం అందిస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని రానున్న మూడు సంవత్సరాలలో గ్రామాలన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిస్తే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయన్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని అలాంటి పాలన అందించిన నాయకులు నేడు నీతులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నీతి మాలిన తనం అన్నారు.మూడు సంవత్సరాలు మరో 10 సంవత్సరాలు మొత్తం 13 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని దొంగల మాటలను నమ్మి ఇతరులకు అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి,పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, పట్టణాధ్యక్షులు వెంకట్రాములు,నాయకులు రంజిత్ కుమార్,దయాకర్ రెడ్డి,సత్యం, రాములు యాదవ్,వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో పాశవికం

**యువతిని గొంతుకోసి హత్య చేసిన ప్రియుడు.. తలను వెంట తీసుకెళ్లి పరారీ**




**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**
యూపీలోని సహారాన్‌పూర్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారంలో విభేదాలు తలెత్తడంతో యువతి ప్రియుడు ఆమెను దారుణంగా హత్య చేశాడు. గొంతు కోసి చంపిన అనంతరం యువతి తలను తనతో తీసుకెళ్లి నిందితుడు పరారయ్యాడు.స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యువతి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ఘటన ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది.
నిందితుడి అరెస్టుకు పోలీసులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

# టీజీ ఎస్. ఆర్టీసీ ఆర్మూర్ డిపోలో బీసీ ఉద్యోగుల నూతన కమిటీ ఏర్పాటు



**మేకార్తీ దినపత్రిక, డిసెంబర్ 15 నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల్ రిపోర్టర్**
రీజియన్ ఆర్మూర్ డిపోలో బి .సి ఉద్యోగుల కమిటీ ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ రీజినల్ బీసీ చైర్మన్ డివిఎస్ చక్రవర్తి మరియు రీజనల్ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు డిపో. సెక్రటరీగా. కాలుర్ రవీందర్ డిపో అధ్యక్షులుగా బి.ఎస్ నారాయణ.చైర్మన్ గా కర్ణం నగేష్.క్యాషియర్ గా . రమణయ్య గ్యారేజ్ సెక్రటరీగా శ్రీనివాస్ మెకానిక్ చీఫ్ అడ్వైజర్లుగా మురళి సార్ సూపర్డెంట్ కొడిచెర్ల నరసయ్య ఆయిల్ ( సి) జి.రమేష్ ఎడిసి అర్గుల్ శ్రీనివాస్ ఎడిసి కే .ఎస్ నారాయణ ఎడిసి యూత్ అశోక్ కండక్టర్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ డ్రైవర్. రాజేశ్వర్ డ్రైవర్.ఆర్ శ్రీనివాస్ ముక్కాల్ కండక్టర్ శ్రీనివాస్ కండక్టర్ సంతోష్ మెకానిక్ జాయింట్ సెక్రటరీగా ప్రసాద్ మెకానిక్ కిషన్ కండక్టర్ మల్కాన్న కండక్టర్ ముత్తన్న డ్రైవర్ జి. యల్ నర్సయ్య కండక్టర్ ప్రచార కార్యదర్శులుగా. నాగార్జున కండక్టర్ సాయన్న మెకానిక్ మహిళా కార్యదర్శిలుగా..లక్ష్మీ కండక్టర్ లత కండక్టర్ భాగ్యలక్ష్మి కండక్టర్ పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# గ్రామీణ ఉపాధి హామీ, పథకం రద్దు కు కేంద్రం బిల్లు వెంటనే ఉపసంహరించుకోవాలి టి స్, మాజీ ఉపాధి హామీ మండలి డైరెక్టర్.. డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుడిమాండ్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**
కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్ సభలో సభ్యులకి ఇచ్చింది. ఈ మేరకు శ్వాసనే వర్గాల వెల్లడించాయి గతంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా వందరోజుల పని దినాలను కల్పించి గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి మధ్యతరగతి కుటుంబాలను గుర్తించి బిలో పవర్టీ కలిగిన ఉపాధి కూలీలను గుర్తించి ఉపాధి పథకం యొక్క జాబ్ కార్డుని ఇచ్చి వారికి వందరోజుల పని దినాలను గత ప్రభుత్వం కల్పించారు దానిద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో బాసటగా ఉపయోగపడేది ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మర్చి పూజ్యా బాపూ గ్రామీణ రోజుగార్ యోజనపూజనా గా మార్చింది పని దినాల సంఖ్యను 100 నుంచి 125 కి పెంచడం ద్వారా ఉపాధి కూలీలకు భారమవుతుందని దీన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని వందరోజుల పని దినాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఉపాధి కార్మికులకు రోజువారి వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేస్తే ఉపాధి కూలీలను ఏకం చేసి సంఘటితంగా పోరాటాల ద్వారా వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని ఉపాధి హామీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ నాయకత్వంలో ఇప్పుడు జరుగుతున్న లోక్ సభ సమావేశంలో నిర్ణయం తీసుకొని పేద మధ్యతరగతి





ప్రజలకు జాబ్ కార్డులు అత్యధికంగా ఇవ్వాలని వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**
అప్పిడీసీ గో.రూట్ .671 ద్వారా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ 17 వేల ఎకరాల ఆయకట్టుకు ఊపిరి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కింద రూ.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ నిధుల మంజూరుతో పథకం పరిధిలోని సుమారు 17 వేల ఎకరాల ఆయకట్టుకు



సాగునీటి సౌకర్యం తిరిగి అందుబాటులోకి రానుందని ఆమె తెలిపారుగత వైసీపీ పాలనలో ఈ కీలక ఎత్తిపోతల పథకం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై గత పాలకులు మోటార్లను కూడా అమ్ముకున్నారని తంగిరాల సౌమ్య విమర్శించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లినట్లు తెలిపారు విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) మరియు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీ రాజగోపాల్ (తాతయ్య) కలిసి జగ్గయ్యపేట%-%నందిగామ నియోజకవర్గాలకు అనుసంధానంగా ఉన్న వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు తక్షణమే నిధులు మంజూరు చేయాల్సిన అవసరాన్ని ఇటీవల కాలంలో వివరించినట్లు పేర్కొన్నారు దీని ఫలితంగానే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కింద రూ.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తంగిరాల సౌమ్య హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ సంబంధిత శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# గూడూరు సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించండి చిట్టి సునీత వెంకట్ నర్సింగరావు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15 ముస్తాబాద్**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మన చీటి సునీత వెంకటనర్సింగ రావుకి మా లక్ష్యం గ్రామ అభివృద్ధి గ్రామంలో ప్రజల సమస్యలపై చాలా ఉన్నాయి ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలని కోరుచున్నాను. మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు వేయాలని,వేసి మన అభ్యర్థిని గెలిపించుకోవాలి.మన గ్రామీణ అభివృద్ధి,మన ఓటు,మన గ్రామ అభివృద్ధి బాటలో నడిపిద్దాం చిట్టి సునీత వెంకట నరసింహారావు



# మూడో విడత పోలింగ్ పటిష్ట బందోస్తు

**– ముస్తాబాద్ ఎస్ఐ సీహెచ్ గణేష్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15 ముస్తాబాద్**
ముస్తాబాద్ మండల కేంద్రంలో పలు గ్రామాలలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు సందర్భంగా స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ పలు సూచనలు చేశారు.స్థానిక ఎన్నికలు 17 తేదీ న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరగనున్న సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయబడింది.163 (144 సెక్షన్) అమల్లో ఉండటంతో ఐదుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని తెలిపారు.15 తేదీన సా.5.00 గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది.ఈ సమయంలో ప్రచారం,సభలు,ర్యాలీలు,లౌడ్‌స్పీకర్లు నిషేధం.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచారం,అడ్డంకులు ఉండరాదు.200 మీటర్ల పరిధిలో బూత్‌లు అనుమతి లేదు.అనుమతితో ఒక్క బూత్ మాత్రమే ఏర్పాటు చేయాలి.పోలింగ్ స్టేషన్‌లో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం,మద్యం దుకాణాలు 15 తేదీన సా.5.00 నుండి 18 తేదీన ఉ.10.00




వరకు మూసివేయబడతాయని తెలిపారు.పోలింగ్ కేంద్రంలోకి గుర్తింపు కార్డు మాత్రమే అనుమతి అని ఇతర వస్తువులు నిషేధం,పోలింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు,ఊరేగింపులు నిషేధం కావున ఎన్నికలు శాంతియుతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని తెలిపారు.



# కమాన్ పూర్ లో డంపు యార్డు ఏర్పాటు ను విరమించుకోవాలి

**– ప్రజలను గోస పెట్టకండి డంపు యార్డ్ ఏర్పాటు పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది**
**– కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**



కొత్తపల్లి రూరల్ మండలం కమాన్ పూర్ గ్రామంలో డంపు యార్డు ఏర్పాటును తక్షణం విరమించుకోవాలని కొత్తపల్లి రూరల్ బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆయన కొత్తపల్లి లో మాట్లాడుతూ కమాన్ పూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 116 లో గల దాదాపు15 ఎకరాలను ప్రభుత్వ భూమిని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డంపు యార్డు కోసం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు . ఇక్కడి గ్రామంలో సగం భూమి ఎల్ఎండి బ్యాక్ వాటర్ కింద , మరికొంత భూమి గుట్టల కింద ఉందని , ఆ భూమిని గ్రానైట్ వ్యాపారాలు ఆక్రమించి వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ 116 సర్వే నెంబర్ లో మిగిలిన ప్రభుత్వ భూమిలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని తెలిపారు . ఆ ఇండ్లకు సమీపాన కరీంనగర్ డంపు యార్డు కోసం స్థలం కేటాయించడం సరికాదన్నారు. స్థానిక గ్రామ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని , ప్రభుత్వం తీసుకున్న డంపు యార్డు ఏర్పాటు ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డంపు యార్డ్ ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలంతా తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఇక్కడి ప్రభుత్వ స్థలంను ఐకెపి సెంటర్ కు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఆర్మూర్ లో క్షత్రియ సమాజ్ ఎన్నికల కరపత్రాల ఆవిష్కరణ

**– ఈనెల 21న నామినేషన్ల స్వీకరణ..**
**– ఈనెల 28న ఎన్నికల పోలింగ్..**
**– సమాజ్ ఎన్నికల అధికారి డమాంకర్ రవీందర్..**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**

ఆర్మూర్ పట్టణంలోని దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో ఎస్ ఎస్ కె క్షత్రియ సమాజ్ ఎన్నికల నిర్వహణ కరపత్రాలను ఎన్నికల అధికారి డమాంకర్ రవీందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆర్మూర్ పట్టణంలోని చిన్న బజార్ లో గల లక్ష్మీనారాయణ మందిరంలో ఆదివారం క్షత్రియ సమాజ్ ఎన్నికల షెడ్యూల్ కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. ఈనెల 21న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. 22న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నామినేషన్ల దరఖాస్తుల పరిశీలన, సాయంత్రం 4 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన చేస్తామన్నారు. 23న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, 24న ఉదయం 11 గంటలకు ఎన్నికల గుర్తుల కేటాయింపు జరుగుతుందన్నారు. 28న ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు లక్ష్మీనారాయణ మందిరం, క్షత్రియ సమాజ్ పాఠశాలలో ఎన్నికల పోలింగ్



జరుగుతుందన్నారు. అదేరోజు మధ్యాహ్నం మూడున్నర గంటల నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి గోడ రాతలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు పెట్టడాన్ని నిషేధించమన్నారు. ఈనెల 28న జరిగే ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వేయడానికి ప్రభుత్వంచే జారీ చేసిన ఏదైనా ఫోటో గుర్తింపు కార్డు తప్పకుండా తీసుకొని రావాలని ఆయన కోరారు. గుర్తింపు కార్డు తీసుకొని వచ్చిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సహాయ అధికారులు కర్తన్ కిషన్, దొండి రవీందర్, సలహాదారులు బుడ్డ శంకర్, సాత్ పుతే శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, ఎన్నికల పరిశీలకులు కర్తన్ హరి నారాయణ, సాత్ పుతె తులసీదాస్, డిప్యూటీ ఎన్నికల అధికారి బాదాం రాజేందర్, న్యాయ సలహాదారులు అల్జాపూర్ చంద్రప్రకాష్, క్షత్రియ సమాజ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగమోహన్, కోశాధికారి వైద్య సంజయ్, క్షత్రియ యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతె సంతోష్, దుమాని నీరజ్ పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా: మందపాటి వెంకట రెడ్డి(చిన్నబాబు)

**– బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కందుకూరు గ్రామస్తులకు విజ్ఞప్తి**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**

వేంసూరు మండలంలోని కందుకూరు పంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మందపాటి వెంకట రెడ్డి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధిపై పలు కీలక హామీలు ఇస్తూ, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మందపాటి వెంకట రెడ్డి మాట్లాడుతూ, "ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా" అని బలంగా చెప్పారు. కందుకూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని మాటిచ్చారు. కేవలం ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా, గ్రామస్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి



చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు.ఈ నేపథ్యంలో, గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన 'బ్యాట్' గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మందపాటి వెంకట రెడ్డి(చిన్నబాబు) విజ్ఞప్తి చేశారు.

# ఓడిన గెలిచిన మీ సేవకే నా జీవితం అంకితం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**




ధర్పల్లి సర్పంచ్ గా ఓడిన కరక గంగారెడ్డి ప్రజల వెంటే నుంటానని గాంధీ చౌక్ లొ ప్రెస్ మీట్ నిర్వహించారు ప్రెస్ మీట్ లో కర్క గంగారెడ్డి మాట్లాడుతూ నన్ను ఇంత ఆదరించి 1500 పైచిలుకు ఓట్లు వేసిన ఓటర్లు అందరికీ పాదాభివందనాలుఅని ఆయన అన్నారు గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు తన విధులు నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ అభివృద్ధి అంటే ఏమిటో అని ప్రజలకు చూపించాలని అందులో మసహాకారము ఏమన్నా ఉంటే మేము కూడా మీతో సహకరిస్తామని ఊరు అభివృద్ధి నా చివరి కోరిక అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కర్క గంగారెడ్డి మాజీ సర్పంచ్, కోమటి దాసు, జెర్ర మైపాల్ యాదవ్, కరక పెద్ద బాల్రెడ్డి, వార్డ్ మెంబర్ రాజు, తాళ్ల రాము, నరేష్, చిలుక మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# క్షత్రియులకు కోర్టు కేసులలో మరియు ఉచిత నోటరీ సేవలు

**– ప్రకటించిన న్యాయవాది గటడి ఆనంద్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**



ఆర్మూర్ లో కానీ ఇతర గ్రామాలలో ఉన్న క్షత్రియ సోదరులకు క్షత్రియ కులస్తులకు కోర్టు కేసులలో ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా నోటరీ కేసులు వాదిస్తానని ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, గటడి ఆనంద్ సేవా తత్పరుడు, ఆలు జిల్లా కన్వీనర్, వివిధ బ్యాంకుల సలహాదా రుడు గటడి ఆనంద్ ప్రకటించారు. పట్టణం లోని చిన్న బజార్ వద్ద గల శ్రీ లక్ష్మీనారాయణ మందిరంలో తెలుపుతూ క్షత్రియ కులస్తులకు ఎటువంటి కేసులైన ఉచితంగా వాదిస్తానని తెలిపారు.గత నాలుగు సంవత్సరాల నుండి ఉచిత నోటరీ సేవలు అందిస్తున్నారు. అలాగే క్షత్రియులకు ఎటువంటి కేసులైనా ఉచితంగా వాదిస్తానని, న్యాయవాది గటడి ఆనంద్ క్షత్రియులు వినియోగించు కోవాలని తెలిపారు. క్షత్రియ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్వాల నాయకత్వంలో ఎంపీ రఘురాంరెడ్డి ని కలిసిన పాల్వంచ కాంగ్రెస్ నేతలు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిశారు. పాల్వంచ మండలం పరిధిలోని 17 పంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ అయిన ఎంపీ రఘురాంరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనకు కాంగ్రెస్ అభ్యర్థుల విజయం విషయాన్ని విశ్లేషించారు. ఈ సందర్భంగా ఎంపీ నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు మాజీ జెడ్పీ చైర్మన్ బరపటి వాసుదేవరావు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పెద్దమ్మగుడి చైర్మన్ బాలునేని నాగేశ్వరరావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు,డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కోగంటి బాబు ని సన్మానించిన ఉద్యోగస్తులు



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**

కంచికచర్ల రాష్ట్ర మార్కెట్ యార్డ్ సంఘ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కోగంటి బాబును కంచికచర్ల ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పి ఆర్ యన్ ఆర్జీ ఈ ఎస్ ఉద్యోగస్తులు స్థానిక మార్కెట్ యార్డ్ నందు రాష్ట్ర మార్కెట్ యార్డ్ సంఘ ఉపాధ్యక్షులు స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబును శాలువాలతో ఘనంగా సన్మానించుటమే కాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర మార్కెట్ యార్డ్ సంఘ ఉపాధ్యక్షులు కోగంటి బాబు ఉద్యోగస్తులతో మాట్లాడుతూ మీరు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించడమే కాక మీరందరు సమన్వయతో పనిచేసి ప్రభుత్వం ప్రవేశపెట్టేపథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలన్నారు అలాగే కంచికచర్ల మండల అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అప్పారావు ఎంఈఓ యు గురునాథం పంచాయతీ ఈవో సుబ్రమణ్యం ఏపీవో రమాదేవి పలువురు ఉద్యోగస్తులు ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగినది

# భార్య సర్పంచ్ భర్త ఉపసర్పంచ్

**– ప్రజాసేవే మా లక్ష్యం ప్రజలతో మమేకమైతాం**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**

చుంచుపల్లి డిసెంబర్ 15 (): భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో



ఆసక్తికరమైన సన్నివేశం వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో చోటుచేసుకుంది. ఆదివారం డిసెంబర్ 14వ తారీఖున రెండో విడత ఎన్నికలలో ఈ అరుదైన సంఘటన చోటుచేసుకుంది.ఒకరు సర్పంచ్ బరిలో ఉన్నారంటే ఆ కుటుంబం నుంచి మరొకరు వార్డు స్థానాలకు కూడా బరిలో ఉండరు. ఇక్కడ మాత్రం భార్యాభర్తలు ఇద్దరు పోటీలో ఉండి ఇద్దరూ విజయం సాధించారు. మండలంలోని వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఎన్నికల్లో భార్య తేజవత్ సరిత నాయక్ సర్పంచ్ విజయం సాధించగా.. ఆమె భర్త తేజావత్ రతన్ నాయక్ ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. భార్యాభర్తలిద్దరూ సర్పంచ్ ఉప సర్పంచ్ ఉండడంతో మండలంలో ఈ విషయం చర్చనీయ అంశంగా మారింది. నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మేము ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ సమిష్టి కృషితోటే ఈ విజయం సాధ్యమైందని . టిఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్ కి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావుకి సహకరించిన నాయకులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్.

# ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా.. బాలరాజు దేవ గౌడ్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15**



గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలరాజు దేవగౌడ్ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధిపై పలు కీలక హామీలు ఇస్తూ, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మాట్లాడుతూ, "ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా" అని బలంగా చెప్పారు. లింగన్నపేటగ్రామ పంచాయతీ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని మాటిచ్చారు. కేవలం ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా, గ్రామస్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు.ఈ నేపథ్యంలో, గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన 'ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ సర్పంచ్ గా భానోత్ కేస్లి విజయం

**- సమిష్టి కృషితోటే విజయం సాధించాం. వీరబాబు**
**- కేస్లీ మంచితనమే ఆమెను గెలిపించింది వీరబాబు**
**- సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ బానోత్ కేస్లీ**
**- పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**
**- ఈ గెలుపు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అంకితం**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15

చుంచుపల్లి : భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ కేస్లీ ప్రత్యర్థులపై 227 మెజారిటీతో ఘన విజయం సాధించారు. రెండో విడత జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థులపై బానోత్ కేస్లీ సర్పంచ్ గా ఐదుగురు వార్డు నెంబర్ లుగా విజయం సాధించారు. తెలంగాణ రెవిన్యూ శాఖ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వీరబాబు బలపరిచిన కాంగ్రెస్ రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన బానోతు కేస్లీ సర్పంచ్ గా గెలుపొందినారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ. సర్పంచ్ గా గెలుపొందిన బానోత్ కేస్లీ గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులను వార్డు నెంబర్లను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇక్కడ ఉన్న నాయకులు అనివార్య కారణాలవల్ల పార్టీకి దూరమయ్యారని గుమ్మడి శ్రీనివాస్ మాత్రమే పార్టీని నమ్ముకొని ఇక్కడ నిలుచున్నారని దానికి ప్రతిఫలంగానే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా భానోత్ కేస్లీ అందరి సహకారంతో గెలుపొందారని వారన్నారు. అనంతరం గెలుపొందిన రుద్రంపూర్ కాంగ్రెస్ సర్పంచ్ బానోత్



కేస్లీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచ్ టికెట్ రావడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలని నాపై నమ్మకంతో రాత్రనక పగలనక చలిని సైతం లెక్కచేయకుండా నా గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ బానోత్ కేస్లీ. ఎటువంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన అధికారులకు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయం ఐక్యమత్యమేనని కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధిస్తామని సమిష్టి కృషి తోటే ఈ విజయం సాధించామని రాబోవు ఎంపీటీసీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నదని వారన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బానోత్ కేస్లీ విజయానికి యూత్ కాంగ్రెస్ సహకరించారని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన రజాక్. అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన బానోత్ కేస్లీని శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. ఈ సందర్భంగా నా గెలుపులో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ వీరబాబు కోనేరు చిన్ని గోపాల్ రావు ఆళ్ల మురళి ఆకునూరి కనకరాజు నిమ్మల రాజు రవి అజిత్ ఖాన్ శ్యామ్ శంకర్ సంపత్ మాజీ ఎంపీటీసీ పరమేష్ నిమ్మల సాగర్ బాచి మట్టపర్తి రమేష్ అంతడుపుల శివ అంతడుపుల శ్రీనివాస్ కొంకటి కృష్ణ కొంకటి సత్తి మహిళా నాయకురాలు ఆకునూరి సుప్రియ రాజ్యలక్ష్మి మహిళా నాయకురాలు యూత్ కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాలీ లారీ పై నుండి గ్రానైట్ రాళ్లు బోల్తా

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వి యం బంజర్ రింగ్ సెంటర్ వద్ద ట్రాలీ లారీ పై నుండి మూడు గ్రానైట్ రాళ్లు భోల్తా తప్పిన పెను ప్రమాదం కరీంనగర్ నుండి కాకినాడ వైపు వెళ్తున్న ట్రాలీ లారీ రింగ్ సెంటర్ వద్ద ఆకస్మాతుగా బ్రేక్ వేయడంతో ఆటో స్టాండ్ ముందు లారీ పై నుండి మూడు గ్రానైట్ రాళ్లు దొర్లి రహదారి పై పడిపోయాయి ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది





# జోగిపేటలో అయ్యప్ప పల్లకి సేవ.. అభరణాల ఊరేగింపు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15

జోగిపేట పట్టణ కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆభరణాలు ఊరేగింపును సోమవారం అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు , స్వామివారి పల్లకి సేవ శోభయాత్ర



స్వాములు,భక్తులు కన్ను పండువగా నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వర మందిరం నుంచి ప్రారంభమైన అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు అయ్యప్ప మందిరం వరకు సాగింది. పేటయ్ తుల్లి ఆటలు, మహిళల కోలాటం, అయ్యప్ప దీక్షదీక్షదారుల శరణుఘోష చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అభరణాల ఊరేగింపు అనంతరం అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించి స్వర్ణాభరణాలు అలంకరించారు. మండల సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి పూలతో అభిషేకం చేస్తూ చుట్టుపక్క గ్రామాల ప్రజలు కూడా ఆభరణాల ఊరేగింపు పల్లకి సేవలో పాల్గొన్నారు ఒక్కసారిగా జోగిపేట అయ్యప్ప నామస్మరణతో మార్మోగిపోయింది

# ఆత్మకూరును ఆదర్శంగా అభివృద్ధి చేసే అవకాశం నాకు ఇవ్వండి

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి**
**- పర్వతగిరి మహేశ్వరి ఓడించేందుకు ఎన్ని కుట్రలు చేసినా టిఆర్ఎస్ కు పరాభవం తప్పదు**
**- కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15

ఆత్మకూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంతో పాటు



తెలంగాణకే ఆదర్శంగా అభివృద్ధి చేసే అవకాశాన్ని ఆత్మకూరు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి రాజు కు ఓటు వేసి నాకు ఇవ్వాలని కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు ప్రచారంలో ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రానికి డబుల్ బెడ్ రూములు, రేషన్ కార్డులు ఇస్తామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మోసం చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తప్పుడు ఆరోపణలు చేసే ముందు నువ్వు చేసిన తప్పులు ప్రజలకు చేసిన మోసాలను గుర్తుంచుకోవాలని కుడా చైర్మన్ రెడ్డి హితవు పలికారు. మహిళల ముందు ఆత్మకూరు గ్రామ ప్రజలను అవమానపరిచే విధంగా సిగ్గు, శరం అని మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రశ్నించారు. ప్రజలు గుణపాఠం చెప్పినా కూడా నీలో మార్పు రాలేదని మహిళలను గౌరవించడం నేర్చుకోమని కూడా చైర్మన్ ఇనగాల అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రానికి ప్రభుత్వం నిధులతో పాటు కూడా నిధులు కూడా తీసుకొచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని వెంకటరామిరెడ్డి ఆత్మకూరు ప్రజలకు భరోసా ఇచ్చారు. 24 గంటలు ఆత్మకూరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా నన్ను చూసి నా మాట మీద నమ్మకం తోటి ఓట్లు వేసి పర్వతగిరి మహేశ్వరి ని గెలిపించాలని కూడా చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. ఎవరికి అవసరమొచ్చినా మీ కుటుంబ సభ్యునిగా ఉండి ఆత్మకూర్ కి కావాల్సిన ఇందిరమ్మ గృహాలు, గీతా నేత కార్మికులకు వితంతువులకు వృద్ధులకు త్వరలోనే కొత్త పింఛన్లు ఇప్పిస్తానన్నాడు. పార్టీ కోసం పనిచేసే నేతల అందరికీ పదవులు కూడా అందించే విధంగా చూస్తానని గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు ప్రజలకు తెలియజేసి భారీ మెజార్టీతో మహేశ్వరిని గెలిపించాలని సూచించారు.

# వెంకటేశ్వరపల్లెలో బోయిని లావణ్య సమ్మయ్య ఇంటింటి ప్రచారం జోరు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15

జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోయిని లావణ్య సమ్మయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలిసి ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు



వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.గెలుపు సాధిస్తే గ్రామంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఇంటింటి ప్రచారానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించగా, అభివృద్ధి కోరుకునే నాయకురాలిగా లావణ్య సమ్మయ్యపై విశ్వాసం వ్యక్తం చేశారు.

# బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించడం మీ బాధ్యత.. అభివృద్ధి నా బాధ్యత... ప్రశ్నించే గొంతుక...

**- ఎదిరించేవాడు లేకుంటే బెదిరించే వాడిదే రాజ్యం.. యువకులు మేలుకోండి...**
**- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కూస సరిత సుదర్శన్..**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15

చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ప్రజా సేవ చేయడం కోసం బరిలో నిలిచాము. పంచాయితీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా భారత రాజ్యాంగ నియమావళిని అనుసరించి నన్ను గెలిపించి నో మనీ, నో అవినీతి,అంటూ ఆశయంతో విలువలతో కూడిన పట్టుదల నిజాయితీతో మీ ముందుకు వస్తున్న నిస్వార్థ సేవకులు కూస సరిత సుదర్శన్ కు గ్రామ ప్రజలే పాలకులుగా మనసుపెట్టి ఆదరించి మన బ్యాట్ గుర్తుకు అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించి గెలిపించగలరని, ఇంటి ఇంటికి గడప గడపకు ప్రతి వాడ వాడకు వెళ్లి ఓటర్లను కలిసి అభ్యర్థించారు.రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అయినా మమ్మల్ని గెలిపిస్తే ఖాదర్ పేట గ్రామపంచాయతీ ప్రజలకు సరైన పాలనలో ప్రభుత్వ నిధులను సమాగ్రాభివృద్ధి చేసి చూపడానికి మేము సిద్ధంగా ఉన్నాము కనుక మాకు ఒకసారి అవకాశం ఇచ్చి మమ్మల్ని ఆదరించి ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయగలరు. ఈ సందర్భంగా స్వార్థపరుల వల్ల ఓటుకు నోటు ఉన్నన్నీ రోజులు అభివృద్ధి జరగదు.ప్రజలకు



సమస్యలు వచ్చినప్పుడు నాయకులకు దండం పెట్టిన పరిష్కారం కాదు.అందుకే మనకు వచ్చిన ఈ ఒక్క అవకాశాన్ని గ్రామ ప్రజలు మార్పు కోసం బ్యాట్ గుర్తుకు ఓటేస్తే, ప్రజలు కోరుకున్న గ్రామాభివృద్ధిని ప్రగతి బాటలో నడిపించి సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తనయుడు కూస నితిన్ పటేల్, స్నేహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వార్డ్ నెంబర్ గా బోనగిరి నాగమణి గెలుపు

**- నా గెలుపులో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**
**- గౌతమ్ పూర్ బిఆర్ఎస్ ఇంచార్జ్ బోనగిరి శ్రీకాంత్ కు కృతజ్ఞతలు**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15



చుంచుపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ ఐదవ వార్డు బిఆర్ఎస్ వార్డు నెంబర్ అభ్యర్థినిగా బోనగిరి నాగమణి 48 ఓట్లతో ప్రత్యర్థి పై 11 ఓట్ల మెజార్టీతో గెలుపొందినారు. గౌతమ్ పూర్ ఐదవ వార్డులో మొత్తం 240 ఓట్ల గాను 144 ఓట్లు పోలవగా భువనగిరి నాగమణికి 48 రావడం ప్రత్యర్థి పై 11 ఓట్లతో గెలుపొందినారు. నాగమణి భర్త బోనగిరి శ్రీకాంత్ బి ఆర్ ఎస్ గౌతమ్ పూర్ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు పార్టీ ఆదేశాల మేరకు పార్టీ గెలుపే లక్ష్యంగా గౌతమ్ పూర్ లో రెండు బిఆర్ఎస్ వార్డులు కైవాసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన వార్డు సభ్యులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన నా వార్డు ప్రజలకు నా గెలుపులో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన బోనగిరి నాగమణి. మొట్టమొదటిసారిగా వార్డ్ నెంబర్ గా పోటీ చేసే అవకాశం మాకు కల్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మమ్మల్ని గెలిపించిన గౌతమ్ పూర్ ఇంచార్జి బోనగిరి శ్రీకాంత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# సర్పంచ్‌గా పల్లె రవికుమార్ గౌడ్ గెలుపే గ్రామ అభివృద్ధికి మార్గం కొరపల్లి గ్రామస్తులు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 15

కొరపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, గ్రామ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్ గౌడ్ సేవలను గ్రామ ప్రజలు కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలు, విద్యార్థులు, ఆలయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తూ అనేక సమస్యల పరిష్కారంలో ముందుండి నిలిచారని గ్రామస్తులు తెలిపారు.అదే పల్లె కుటుంబం నుంచి పల్లె రవికుమార్ గౌడ్ కొరపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా, ఆయనను గెలిపించుకోవాలని గ్రామ ప్రజలు ఏకతాటిపై నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. పల్లె రవికుమార్ గౌడ్ సర్పంచ్‌గా గెలిస్తే కొరపల్లి గ్రామం అభివృద్ధి దిశలో ముందుకెళ్తుందని, ఏ సమస్య వచ్చినా పల్లె కుటుంబం మమ్మల్ని ఆదుకుంటుందనే నమ్మకం ఉందని గ్రామస్తులు



పేర్కొన్నారు.ఇప్పటివరకు గ్రామాన్ని నడిపించిన కొందరు నాయకులు స్వార్థం, స్వలాభాలకే పరిమితమై గ్రామ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. నిస్వార్థంగా అనేక మంది పేదలకు సహాయం చేసిన పల్లె కుటుంబమే కొరపల్లిని తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దగలదని గ్రామ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు.గ్రామానికి నిజంగా మంచి చేసే నాయకుడు కావాలి కానీ, ఆర్భాటాలు చేసే నాయకులు వద్దని స్పష్టం చేస్తూ, ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి పల్లె రవికుమార్ గౌడ్‌ను గెలిపిస్తామని గ్రామ ప్రజలు ఘాటుగా తెలిపారు.

ఔషధ గుణాల కీరదోస.. కర్షకుల గోస తీరుస్తున్నది. ఆహార పంటగానే కాదు.. వాణిజ్య పంటగానూ విరివిగా సాగవుతున్నది. తక్కువ రోజుల్లోనే చేతికి వస్తూ.. రైతులను లాభాల బాట

పట్టిస్తున్నది. దీనికి మార్కెట్‌లో ఏడాదంతా గిరాకీ ఉంటున్నది. అదే సమయంలో మంచి ధర కూడా పలుకుతున్నది. ఒకప్పుడు వేసవికి ముందే కీరదోసను పండించేవారు. కానీ, ఇప్పుడు ఏడాదంతా సాగు చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో ఈ పంటను ఎక్కడైనా సాగు చేసుకోవచ్చు. అయితే, పాలీహౌజుల్లో పండిస్తే.. ఏడాదంతా మంచి దిగుబడి సాధించవచ్చు. అంతేకాకుండా, కాయలను ఆకర్షణీయమైన రంగు, నిర్దిష్ట ఆకారంలో పొందవచ్చు. దీనివల్ల మార్కెట్‌లో మంచి ధర సొంతం చేసుకోవచ్చు.

# గోస తీర్చే.. కీరదోస!



అనుకూలం : మురుగు నేలలు కాకుండా, అన్ని రకాల నేలల్లోనూ కీరదోసను సాగు చేసుకోవచ్చు. ఎర్ర గరప నేలలు అత్యంత అనుకూలం. ఉదజని సూచిక 5.5 నుంచి 6.5 శాతం ఉంటే దిగుబడి ఎక్కువగా వస్తుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి 24 డిగ్రీల సెంటీగ్రేడ్ మధ్య ఉండే వాతావరణం అనుకూలంగా ఉంటుంది.



కీరదోసలో రకాలు : కీరదోసలో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. వాణిజ్య సరళిలో సాగుకు ఈ మూడు రకాలూ అనుకూలమే. అయితే, పాలీహౌజ్‌లో సాగుకు 'పార్దినోకార్పిక్' రకాలు అత్యంత అనుకూలంగా ఉంటాయి. ఇందులోనూ నలిన్, అలామిర్, సన్‌కియాన్ వంటి రకాలకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉన్నది.

మడుల తయారీ : కీరదోస సాగు కోసం మొదటగా మడులను ఏర్పాటు చేసుకోవాలి. 90 సెం.మీ వెడల్పు, 40 సెం.మీ ఎత్తు ఉండేలా బెడ్లను తయారు చేసుకోవాలి. ఒక్కో బెడ్ మధ్య 50 సెం.మీ దూరం ఉండేలా చూసుకోవాలి. ఎకరానికి కిలో నుంచి కిలోన్నర దాకా విత్తనాలు అవసరం అవుతాయి. సాగుకోసం హరిత గృహాల్లో ప్లగ్ ట్రేలలో పెంచిన 30 రోజుల వయసు కలిగిన నారును ఎంచుకోవాలి.

మొక్కలు నాటడం : వరుసల మధ్య 75 సెం.మీ. వరుసలోని మొక్కల మధ్య 45 సెం.మీ. ఎడం ఉండేలా మల్చింగ్ షీట్‌పై వేరుతోపాటు మొక్కలను నాటుకోవాలి.



సాగు పద్ధతులు : పాలీహౌజుల్లో రెండు పద్ధతుల్లో కీరదోసను సాగు చేయవచ్చు. అందులో ఒకటి వర్టికల్ కార్డాన్ పద్ధతి, రెండోది కార్డాన్ పద్ధతి.

సస్యరక్షణ : కీరదోస సాగులో ప్రధానంగా పేనుబంక కనిపిస్తుంది. ఈ పురుగులు ఆశిస్తే.. ఆకులు ముడుచుకొని పోతాయి. ఆకుల మీద తేనెలాంటి పదార్థం విసర్జించడం వల్ల మసి ఏర్పడుతుంది. దీన్ని నివారించేందుకు లీటర్ నీటిలో 1 గ్రా. ఎసిఫేట్ లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. అదేవిధంగా తామరపురుగు ఆశిస్తే.. ఇవి ఆకులపై రసాన్ని పీల్చి ఆకుల ఆకారాన్ని మార్చేస్తాయి. దీని నివారణకు లీటర్ నీటిలో 0.3 మి.లీ. స్పైనోసాడ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. కొన్నిచోట్ల ఎర్రనల్లి పురుగులు ఆశించి, ఆకుల రసాన్ని పీలుస్తాయి. దీనివల్ల ఆకులు పాలిపోతాయి. ఆకుల అడుగు భాగాన ఎర్రటి బూజుతో నిండిన పురుగుల గుంపులను నివారించేందుకు.. లీటర్ నీటిలో 3 మి.లీ. డైకోఫాల్ కలిపి పిచికారీ చేయాలి. వారం వ్యవధిలో లీటర్ నీటికి 1 మి.లీ. ప్రాపర్‌గైట్ కలిపి పిచికారీ చేసుకోవాలి.

తెగుళ్లు : కీరదోస తోటల్లో ఎక్కువగా సెర్కాస్పొరా ఆకుమచ్చ తెగుళ్లు వస్తాయి. దీనివల్ల ఆకుల మీద చిన్న గుండ్రని మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటర్ నీటికి 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు సోకడం వల్ల ఆకుల అడుగు భాగాన బూడిద రంగు మచ్చలు ఏర్పడతాయి. అవి క్రమేణా ఆకుల పైభాగానికి చేరుతాయి. తర్వాత ఆకులు ఎండిపోతాయి. దీనిని నివారించేందుకు లీటర్ నీటిలో 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 2 గ్రా. మెటలాక్సిల్ కలిపి పిచికారీ చేయాలి. వెర్రి తెగులు వల్ల ఆకులు ముడుచుకుని వంకరలు తిరుగుతాయి. తీగలు కురుచగా గిడసబారి, మొక్కల ఎదుగుదల లోపిస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల్లో పూత, కాయ ఏర్పడదు. దీన్ని నివారించేందుకు లీటర్ నీటిలో 2 మి.లీ. ఫ్రిపోనిల్ లేదా 2 మి.లీ. మెటాసిస్టాక్స్ కలిపి పిచికారీ చేయాలి.

దిగుబడి : మొక్కలు నాటిన 45 నుంచి 65 రోజుల్లో పంట కోతకు వస్తుంది. లేత ఆకుపచ్చగా ఉన్న కాయలను మాత్రమే కోయాలి. ఊర బెట్టడానికి వాడే కీరదోసలను 5 సెం.మీ కన్నా తక్కువ పొడవు ఉన్నప్పుడే కోసుకోవాలి. ముక్కలకు వాడే కీరదోస 4 సెం.మీ. కన్నా తక్కువ పొడవు ఉండేలా చూసుకోవాలి. ఒక మొక్కకు సరాసరి 8 కిలోల దిగుబడి వస్తుంది. ఇలా పాలీహౌజ్‌లో హైబ్రీడ్ రకాలను సాగు చేస్తూ ఎకరానికి 30 టన్నుల దిగుబడి పొందవచ్చు.

వర్టికల్ కార్డాన్ పద్ధతి : ఈ పద్ధతిలో ప్రతి బెడ్‌పైనా రెండు వరుసల్లో మొక్కలు పెంచాలి. మొక్కలు నిటారుగా మడిపైన 10 అడుగుల ఎత్తులో సమాంతరంగా కట్టిన తీగ వరకూ పెరగనివ్వాలి. తీగకు తాకిన వెంటనే మొక్క తల భాగాన్ని తుంచేయాలి.

కార్డాన్ పద్ధతి : ఈ పద్ధతిలో ఎదిగే మొక్కల కొనభాగం తీగను తాకి.. 1-2 ఆకులు వచ్చిన తర్వాత కొనభాగాన్ని తుంచేయాలి. దానికింద నుంచి వచ్చిన రెండు పక్క కొమ్మలను కిందికి పాకించాలి. ఈ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల దిగుబడులు పెరుగుతాయి.

డ్రిప్ పైపులు : కీరదోస సాగులో నీటి యాజమాన్యాన్ని తప్పకుండా పాటించాలి. ఇందుకోసం 16 ఎం.ఎం వ్యాసం ఉండి, ప్రతి 45 సెం.మీ వద్ద గంటకు రెండు నుంచి నాలుగు లీటర్ల దాకా నీటి చుక్కలను విడుదల చేసే ఇన్‌లైన్ డ్రిప్ పైపులను ఎంచుకోవాలి. వీటిని మడి మధ్యభాగంలో పరుచుకోవాలి. 1.2 మీ వెడల్పు, 35 నుంచి 100 మైక్రాన్ల మందం ఉన్న పాలిథిన్ మల్చింగ్ షీట్లను మడులపై కప్పాలి. మల్చింగ్ షీట్‌పై 75%శ%45 సెం.మీ ఎడంలో 5 సెం.మీ వ్యాసంలో రంధ్రాలు చేయాలి.



## కోళ్లలో.. ఫౌల్ టైఫాయిడ్

పెరటి కోళ్లతోపాటు ఫారం కోళ్లలోనూ అధిక మరణాలు కలిగించే వ్యాధి.. ఫౌల్ టైఫాయిడ్. సాల్మొనెల్లా గాలిసేరియం అనే బ్యాక్టీరియా ద్వారా ఇది వ్యాపిస్తుంది. వ్యాధి సోకి చనిపోయిన



కోళ్లలో 3 నెలల వరకు బ్యాక్టీరియా జీవించే ఉంటుంది. నీళ్లు, దాణాతోపాటు దాణా పాత్రలు కలుషితం కావడం వల్ల ఈ వ్యాధి ప్రబలుతుంది. వ్యాధికి గురైన కోళ్లు, చనిపోయిన పిల్లలు, ఈగల ద్వారా ఒకదాని నుంచి మరో దానికి వ్యాప్తి చెందుతుంది. పెద్ద పక్షుల్లో లక్షణాలు కనిపించకపోయినప్పటికీ, వ్యాధి వ్యాప్తికి కారణం అవుతాయి. పక్షుల శరీరంలోకి చేరిన బ్యాక్టీరియా.. 'ఎండోటాక్సిన్' అనే విషపదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది ఎర్రరక్తకణాల మీద ప్రభావం చూపుతుంది. ఫలితంగా కోళ్లలో రక్తహీనత వచ్చి, వాటి బరువు తగ్గుతుంది. గుడ్ల ఉత్పత్తి పైనా ప్రభావం పడుతుంది.

లక్షణాలు : పక్షుల్లో ఈ వ్యాధి తీవ్రత దశలవారీగా ఉంటుంది. కొన్ని పక్షులు ఎలాంటి లక్షణాలు లేకుండానే చనిపోతుంటాయి. ఎక్కువగా 'పుల్లోరం' లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధికి గురైన కోళ్లు బక్క చిక్కిపోతాయి. ఈకలు రాలిపోతాయి. చనిపోయిన కోళ్ల కాలేయం, గుండె కండరాలలో నెక్రోసిస్ (ఎముకలు, శరీర భాగాలు చచ్చుబడి పోవడం) లక్షణాలు గమనించవచ్చు. గుండె చుట్టూ ఫైబ్రస్ పొర అతుక్కుని ఉంటుంది.

చికిత్స : వ్యాధికి గురైన కోళ్లకు యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష చేసి.. దానికి సరిపోయే యాంటీ బయాటిక్ ఔషధాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. 'పుల్లోరం' వ్యాధికి ఉపయోగించే ఔషధాలను కూడా ఉపయోగించవచ్చు.

## రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం..

ఎ రొయ్యలను చాలామంది ఇష్టంగా తింటూంటారు. రొయ్యలతో కూర వండుకోవడమే కాకుండా ఫ్రై, బిర్యానీ.. ఇలా చాలా వంటకాలు తయారు చేస్తారు. చాలా రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యాన్నిస్తాయి. రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం సంపాదించవచ్చునంటున్నారు నిపుణులు. చాలా ప్రాంతాల్లో కృత్రిమ చెరువులు తవ్వి రొయ్యలను పెంచుతూ లాభాలను గడిస్తున్నారు. ఈ నేపథ్యంలో రొయ్యల పెంపకం ఎలా చేపట్టాలి..? అధిక ఆదాయం రావాలంటే ఏం చేయాలి..? అనే విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. రొయ్యల పెంపకంలో చెరువుల నాణ్యత చాలా ప్రాధాన్యం ఉంటుంది. చెరువు మురుగునీరు, ఇన్లెట్‌తో ఉండాలి. పెంచుకోవాలనుకున్న రొయ్యలు నాణ్యత ఉండేలా చూసుకోవాలి. రొయ్యలు తినడానికి ఆల్గే, క్రిమి లార్వా అందిస్తుండాలి. కొత్తగా తవ్విన చెరువులతో తొలి సంవత్సరం అధిక ఆదాయం రాదు. అంతమాత్రానా నిరుత్సాహానికి గురవ్వొద్దు. చెరువు నీళ్లు రసాయనాలు, హానికరమైన బ్యాక్టీరియా లేకుండా చూసుకోవాలి. చెరువులో చేపలు, ఇతర ఉభయచరాలు లేకుండా జాగ్రత్తపడాలి. నీటి పీహెచ్ బ్యాలెన్స్ 10 కంటే తక్కువగా ఉండేలా గమనించాలి. నీటిలో రోజంతా నడిచేలా ఎరేటర్ జోడించాలి. రోజుకు రెండుసార్లు రొయ్యలకు తిండి వేయాలి. 38 శాతం ప్రొటీన్ కలిగిన గుళికలు, ఆల్గే, క్రిమి లార్వా, పాచిని రొయ్యలు తింటాయి. ఆహారం ఎంత ఎక్కువగా వేస్తే అంత బాగా రొయ్యలు వృద్ధిచెందుతాయి. చెరువు నీటిని ఎప్పటికప్పుడు మారుస్తుండాలి. ప్రస్తుతం 300 జాతుల రొయ్యలు మార్కెట్లో ఉన్నాయి. పింక్, తెలుపు, గోధుమ, ఎరుపు రంగులుగా వీటిని వర్గీకరించారు. గులాబీ రంగుల జాతిని సీ ఫుడ్ కౌంటర్ వెనుక చూస్తారు. పచ్చిగా ఉన్నప్పుడు గులాబీ రంగులో ఉంటాయి. గులాబీ రంగులో ఎక్కువ రుచి ఉంటుంది. వాటిల్లో ఎక్కువ అయోడిన్ ఉంటుంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com